క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గాంధీనగర్ సెక్షన్ పరిధిలో 33 కేవీ అలంకార్ సబ్‌స్టేషన్‌లో సాంకేతిక మరమ్మతుల నిమిత్తం బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టౌన్ డీఈ బీవీ సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీనగర్, ఎన్నార్పీ రోడ్డు, ఆంధ్ర రత్న రోడ్డు, హనుమాన్ పేట, రైల్వేస్టేషన్ రోడ్డు, సాంబమూర్తిరోడ్డు, జ్ఞానోలివ్ స్ట్రీట్, జీఎస్ రాజు రోడ్, సీటన్నపేటలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌కు 'సర్వోదయ' సత్కారం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా తొలి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావును సర్వోదయ ట్రస్ట్ ప్రతినిధులు సత్కరించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆయనను కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సర్వోదయ ట్రస్ట్ ప్రతినిధులు కలెక్టర్ ఢిల్లీరావుకు అభినందనలు తెలిపారు. నగర నడిబొడ్డులో స్వాతంత్ర్య స్ఫూర్తికి చిహ్నంగా ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల సంఘం భవనాన్ని, గాంధీ విజ్ఞాన మందిరాన్ని అభివృద్ధి చేయాలని ట్రస్ట్ ప్రతినిధులు కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ట్రస్ట్ అధ్యక్షులు జీవీ మోహన్ ప్రసాద్, కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు మట్టా జయకర్, కొత్త విజయ కుమార్ ఉన్నారు.

పీహెచ్‌డీ గ్రహీతకు అభినందన



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): యుఎస్‌హెచ్ యూనివర్సిటీ ఇండియానా పోలీస్ నుంచి పీహెచ్‌డీ చేసిన నగరానికి చెందిన గుమ్మా సుష్మ మంగళవారం కలెక్టర్ ఎస్.ఢిల్లీరావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆరోగ్య నిర్వహణలో సమతౌల్య ఆహారం, మానసిక ఆరోగ్యం పాత్ర అంశంపై పీహెచ్‌డీ చేసిన ఆమెను కలెక్టర్ ఢిల్లీరావు అభినందించారు. సుష్మ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పౌష్టికాహార నిర్వహణపై పలు పత్రాలను సమర్పించారు. పోషకాహార సంబంధిత అంశాలపై ఆమె పలు గ్రంథాలను రచించారు. సుష్మతో పాటు కలెక్టర్‌ను కలిసిన వారిలో గోళ్ల నారాయణరావు, వెన్నా వల్లభరావు, సుంకర నాగభూషణం చింత వెంకటేశ్వర్లు ఉన్నారు.

వికసించిన బ్రహ్మకమలం



గన్నవరం: హిమాలయాల్లో మాత్రమే వికసించే అరుదైన బ్రహ్మకమలం పుష్పం గన్నవరంలోని విద్యానగర్‌లో కనిపించింది. ఐఏఎస్ విశ్రాంత అధికారి డాక్టర్ డి.సాంబశివరావు సోదరి స్వరాజ్యం ఇంటి ప్రాంగణంలో పూసిన బ్రహ్మకమలం పుష్పం అందరిని ఆకట్టుకుంటుంది. సోమవారం రాత్రి 11.30 గంటలకు మొదలై.. బ్రహ్మకమలం 12.30కు పూర్తిగా వికసించిందని స్వరాజ్యం తెలిపారు. పరమ శివుడికి అత్యంత ప్రీతి పాత్రమైన ఈ పుష్పం ఏడాదికి ఒకసారి మాత్రమే పూస్తుందన్నారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్ నుంచి తీసుకువచ్చి నాటిన బ్రహ్మకమలం మొక్క ఇప్పటికి పుష్పించిందని తెలిపారు. కేవలం హిమాలయాల్లో మాత్రమే పుష్పించే బ్రహ్మ కమలం పువ్వులతో శివుణికి అర్పిస్తారని చెప్పారు.

ఉద్యోగాలకు ఎంపిక

జూపూడి(ఇబ్రహీంపట్నం): నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఏపీ సోర్స్ ఇండియా సంస్థ మంగళవారం క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించింది. డీ ఫార్మసీ, బీ ఫార్మసీ 4వ ఏడాది చదివే 67 మంది పాల్గొనగా 10 మంది ఎంపికైనట్లు అకడమిక్ డైరెక్టర్ నారాయణమూర్తి తెలిపారు.

పూలే ఆశయ సాధనకు కృషి



పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా, నేతలు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి తదితరులు



నివాళులర్పిస్తున్న ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతంరెడ్డి



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి



జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు



పూలే పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జమల పూర్ణమ్మ

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): బడుగు, బలహీన వర్గాలు, పీడిత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిపూలే జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఆయన ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే కన్న కలలను నిజం చేసి చూపుతున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆ మహనీయుడి స్ఫూర్తితో జగనన్న అన్ని రంగాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అనంతరం స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు చింతా శ్రీను, షేక్ అమిత్, గెల్లిపోగు రాజు, షేక్ వెంకట్, మున్నీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వందనం బాబు తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యాన గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బోను నరేష్ సంఘం నేతలతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులుడు నడకుదిటి వెంకటేశ్వరరావు, సంఘం నేతలు కిరణ్, పట్నాల హరి బాబు, మెండు జ్యోతి, పోతిన వర ప్రకాష్, విక్రమ్, కిరణ్, దినేష్, రామకృష్ణ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్ గ్రంథాలయంలో..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎంజీరోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జ్యోతిరావు పూలే 196 వ జయంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమలపూర్ణమ్మ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, గ్రేడ్-3 గ్రంథ పాలకురాలు వై.ధనలక్ష్మి , సిబ్బంది రాంబాబు, గోపాలరావు, ఫణి బాబు, దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జమల పూర్ణమ్మ

మధురానగర్(విజయవాడసెంట్రల్): పూలేను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి సూచించారు. మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం పూలే జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, జీసీజీటీఏ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేఆర్‌జీ శేషకుమార్, జీసీఎల్ఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొల్లేటి రమేష్ కళాశాల అధ్యాపకులు తదితరులు పూలే సేవలను కొనియాడారు.

వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో..

సత్యనారాయణపురం వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు జరిగాయి. ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి.. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, ట్రేడ్ యూనియన్ కృష్ణా జిల్లా అధ్యక్షులు చెమట సాంబశివరావు, 61వ డివిజన్ అధ్యక్షులు బల్లం కిషోర్, నాయకులు కమ్మిలి రత్నకుమార్, సామంతపూడి చిన్నా,ఓ దుర్గారావు, శంకర్ రెడ్డి, వెంకన్న, రమేష్, శంకర్, స్వామి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాతశివాలయం పాలకమండలి మాజీ సభ్యుడు పణుకు ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో.

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు.. కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని అభినవ పూలేగా ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అభివర్ణించారు. మంగళవారం భవానీపురంలోని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బీసీ సెల్ అధ్యక్షులు నిడుముక్కల శివ శంకర్‌రావు ఆధ్వర్యాన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి కేక్ కోసి స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ తోలేటి శ్రీకాంత్, నాగవంశం కుల కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు అప్పలకొండ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు డేరంగుల వెంకట రమణ, శిరం వెంకట్రావు, మజ్జి శ్రీదేవి శ్రీనివాస్, సైకం దుర్గ కుమారి సాయిబాబు, దాడి అప్పారావు, బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి కొసగాని దుర్గారావు, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ గౌస్ మొహిద్దీన్, హబీబుల్లా, ఎస్సీ విభాగం నాయకులు బూదాల శ్రీనివాసరావు,పాలిమెట్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపపై సంక్షేమ ముద్ర

ఎమ్మెల్యే మల్లాది విష్ణు



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ తదితరులు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల పాలనలో ప్రతి గడపపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ముద్ర వేశారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 63వ డివిజన్ 276వ వార్డు సచివాలయం పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మతో కలిసి ఆయన రాధానగర్ ప్రాంతంలోని 174 గడపలను సందర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

అనంతరం ఎమ్మెల్యే విష్ణు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థ రూపంలో స్థానిక సుపరిపాలన కల సాకారం చేసి చూపారన్నారు.

చంద్రబాబువి ఊసరవెల్లి రాజకీయాలు

చంద్రబాబువి ఊసరవెల్లి రాజకీయాలని, అధికారంలో ఉన్నప్పుడు ఇష్టం వచ్చినట్లుగా ప్రజలపై పన్నుల భారాన్ని మోపిన ఆయన నేడు పన్నుల గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న ఆదరణను చూసి చంద్రబాబు ఓర్వలేక దిగజారుడు విమర్శలు చేస్తున్నారన్నారు. కార్పొరేషన్ సీఈ ప్రభాకర్, ఈఈ శ్రీనివాస్, డీఈ రామకృష్ణ, ఏఈ అరుణ్‌కుమార్, సీడీఓ జగదీశ్వరీ, వైఎస్సార్ సీపీ నాయకులు పసుపులేటి ఏసు, మోదుగుల గణేష్, సీహెచ్ రవి, ఉద్దంటి శ్రీను, సామ్రాజ్యం, వీర్ల శ్రీను, మందాడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీ పరిశీలన



రామలింగేశ్వరనగర్ ఎస్టీపీ ప్లాంట్‌లో వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): రామలింగేశ్వరనగర్‌లోని ఎస్టీపీ(సూయేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)ను 'మోడల్'గా మార్చాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఆయన నగర పర్యటనలో భాగంగా మంగళవారం సర్కిల్ -3 పరిధిలోని రామలింగేశ్వరనగర్ 15, 16 లోని 20 మినిమల్ లిక్విడ్ డిశ్చార్జ్(ఎంఎల్‌డీ సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్(ఎస్టీపీ)ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ ప్లాంట్ పునరుద్ధరణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, అధికారులు నిరంతర పర్యవేక్షణలోనే ఆయా అభివృద్ధి పనులు జరగాలని ఆదేశించారు. ప్లాంట్‌లో టాయిలెట్స్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, గ్రీనరీ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యూఎన్‌డీపీ) ఈ ప్లాంట్‌ను అభివృద్ధి చేసేందుకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఇందులో విడుదలయ్యే కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి, విద్యుత్ ఉత్పత్తికి సహకరిస్తుందని అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్)-2 వెంకటేశ్వరరెడ్డి, కాంట్రాక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల ఉల్లంఘనులకు జరిమానా



మొబైల్ కోర్టులో విచారణ చేస్తున్న జడ్జి రామ్మోహన్

పటమట(విజయవాడతూర్పు): నగర వీధుల్లో జనావాసాలలకు ఇబ్బంది కలిగించేలా వ్యాపారాలు చేస్తున్నవారికి మున్సిపల్ మొబైల్ కోర్టు జడ్జి యు.రామ్మోహన్ జరిమానా విధించారు. మంగళవారం సర్కిల్-2 పరిధిలోని సత్యనారాయణపురం సర్కిల్ కార్యాలయంలో జరిగిన కోర్టులో మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 34 కేసుల్లో నిందితులకు రూ.11,660 జరిమానా వసూలు చేశారు. జరిమానా విధించిన వారిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించడం, విచ్చలవిడిగా పశువులను రోడ్ల పైకి వదిలివేసే వారినిరోడ్ల పైన చెత్త వేసే వారికి ఆయన కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా జడ్జిరామ్మోహన్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను వీఎంసీ అధికారులు అమలు చేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడానికి శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు రోజూ ఆయా డివిజన్లలో ప్లాస్టిక్ అమ్మే షాపులను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-2 యు. సృజన, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం పెంపొందించుకోవాలి



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అధ్యాపకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థినిలు డిగ్రీతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అందుకే కళాశాలలో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరు నీరజ అన్నారు. మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో మంగళవారం జనశిక్షణ సంస్థాన్ సౌజన్యంతో టెక్స్‌టైల్ ప్రింటింగ్‌లో సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినిలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి బాతిక్ ప్రింటింగ్, టై అండ్ డై స్క్రీన్ ప్రింటింగ్‌ల కోర్సులను ఏర్పాటు చేశామన్నారు. ర్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై సమీక్ష

ఇబ్రహీంపట్నం: నందిగామ డివిజన్ పరిధిలో జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులపై నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి వెంకటప్పయ్య ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో పనులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. జగనన్న విద్యా కానుక వస్తువులు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలన్నారు.

కరుమారి అమ్మన్ ఆలయానికి మరింత ప్రాచుర్యం



ఎమ్మెల్యే మల్లాది విష్ణుకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేస్తున్న పీఠాధిపతి



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గౌతమ్‌రెడ్డి

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): సహస్ర చండీయాగంతో శ్రీదేవి కరుమారి అమ్మన్ ఆలయానికి మరింత ప్రాచుర్యం లభిస్తుందని, నగరంలోని ప్రముఖ ఆలయాల చెంత చేరుతుందని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. నైనవరం ఫ్లైఓవర్ దిగువన శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠం ఆవరణలో మహా చండీ విగ్రహ నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, నగరంలోనే తొలిసారిగా 72 అడుగుల మహా చండీ విగ్రహాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. చెన్నై నుంచి విచ్చేసిన వంద మంది నిపుణులు అమ్మవారి విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నారన్నారు. తొలుత గౌతమ్‌రెడ్డి, మల్లాది విష్ణు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అనంతరం పీఠాధిపతి కరుమారి దాసు అమ్మవారి ప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో పీఠం కోశాధికారి జ్ఞానేశ్వర్, సునీత, మాదల శ్రీనివాస్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు చంద్రకళ, బత్తిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్కను తొలగించండి

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక 30వ డివిజన్ బుడమేరులో గుర్రపుడెక్కను తొలగించాలని, దోమల నివారణ చర్యలు మరింత వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్ బయలాజిస్టు సూర్యనాయక్, కార్పొరేటర్ జానారెడ్డి సూచించారు. 30వ డివిజన్‌లో మంగళవారం స్పందనలో వచ్చిన ఫిర్యాదుల మేరకు వీఎంసీ అధికారులతో పర్యటించారు. వారు స్థానిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎక్స్‌టెన్షన్ చేసిన వాటర్‌లైన్ ఆర్‌డబ్ల్యూఎస్ 150 నుంచి 159 వరకు పరిశీలించి అవసరమైన వారికి వాటర్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. రామకృష్ణాపురం ఫ్లై ఓవర్ కింద గ్రీనరీను అభివృద్ధి చేయాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి స్థానికులు సేదతీరడానికి బల్లలు వేయాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ రామకోటేశ్వరరావు, డీఈ రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏపీ జెన్‌కో ఎండీ శ్రీధర్‌కు వీడ్కోలు



ఏపీ జెన్‌కో ఎండీ శ్రీధర్‌ను సన్మానిస్తున్న ఏపీ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

ఇబ్రహీంపట్నం: ఏపీ జెన్‌కో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా నాలుగేళ్ల బాధ్యతలు నిర్వహించి పొల్యూషన్ బోర్డు కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న బి.శ్రీధర్‌ను ఆంధ్రప్రదేశ్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్-129 నాయకులు మంగళవారం సత్కరించి వీడ్కోలు పలికారు. ఉద్యోగ నిర్వాహణలో చేపట్టిన వివిధ పదవులకు వన్నెతెచ్చారని యూనియన్ నాయకులు ఎం.మోహనరావు అన్నారు. కరోనా సమయంలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు వెంటనే ఉద్యోగం కల్పించి రావల్సిన బెనిఫిట్స్ అందించారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సుబ్బారెడ్డి, అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ ఏర్పాటును అడ్డుకున్న కార్పొరేషన్!



జాతీయ రహదారుల అధికారితో మాట్లాడుతున్న కార్పొరేషన్ అధికారులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): కనకదుర్గ వారధి వెంట ఖాళీ స్థలంలో జాతీయ రహదారుల శాఖ అధికారులు ఫెన్సింగ్ వేస్తుండగా కార్పొరేషన్ అధికారులు మంగళవారం అడ్డుకున్నారు. కృష్ణలంక నుంచి రాణిగారి తోటకు వెళ్లే దారిలో సబ్‌వే పక్కన ఖాళీ స్థలం ఉంది. దీన్ని డంపింగ్ యార్డుగా వాడుతుండటం, నిర్మానుష్యంగా ఉండటంతో ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకున్నారు. దీంతో రాకపోకల సమయంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతుండడంతో ఖాళీ స్థలాన్ని కార్పొరేషన్ అధికారులు పార్కుగా అభివృద్ధి చేయడానికి, మొక్కలు నాటేందుకు గోతులు తీశారు. విషయం తెలుసుకున్న జాతీయ రహదారి అధికారులు రంగ ప్రవేశం చేసి ఈ స్థలం తమదంటూ అడ్డుకున్నారు. ఇటీవల కొంతకాలంగా ఈ స్థలాన్ని నగరం నుంచి గుంటూరు వెళ్లే ప్రైవేట్ కార్లుతో పాటు ఇతర వాహనాలకు పార్కింగ్‌గా వాడుతున్నారు. ఆకతాయిలు అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారు. దీనిపై జాతీయ రహదారుల శాఖ అధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో స్థలం లోపలికి ఎవరూ వెళ్లకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు మంగళవారం చర్యలు చేపట్టారు. ఈ విషయాన్ని కొందరు స్థానిక కార్పొరేటర్‌కు తెలియజేయడంతో ఆయన కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అక్కడకు చేరుకున్న కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి కొండలరావు పనులు ఆపించారు. వెంటనే జాతీయ రహదారుల శాఖ అధికారులు అక్కడకు చేరుకుని స్థలం మాది, అందుకు తగిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని, పనులు ఎందుకు ఆపారని కార్పొరేషన్ అధికారులను నిలదీశారు. ఈ విషయాన్ని కొండలరావు పై అధికారులకు వివరించగా అక్కడకి చేరుకున్న వీఎంసీ జోనల్ కమిషనర్ చర్చించారు. విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని, ఆయనతో ఒకసారి చర్చించాలని సూచించారు. ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఆయన తెలిపారు.

నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక నూజివీడు రోడ్డులోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టీలు కాకాని వెంకటేశ్వరరావు, తవ్వా పూర్ణచంద్రరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం అష్టోత్తర కలశాభిషేకం, ప్రతి ఇంటి నుంచి ఒక బిందె నీళ్లతో స్వామి వారికి చందన జలాభిషేకం తదితర కార్యక్రమాలను ప్రారంభిస్తామన్నారు. 13న సహస్ర పుష్పార్చన, దైవీక రాయభారోత్సవం, 14న ఉదయం లక్ష్మీ సహస్ర నామ హోమం, రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి

పటమట(విజయవాడతూర్పు): ఆపదలో ఉన్నవారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. పటమట 13వ డివిజన్‌లో మంగళవారం హ్యాపీఫీట్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన డివిజన్‌కు చెందిన బేతపూడి గోపి-సుప్రియ దంపతుల ఐదు నెలల పాప ఆక్సా జాయిసికు ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ రావడంతో వైద్య ఖర్చుల చికిత్స నిమిత్తం రూ.45 వేలు అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు.